తేదీ: ఏప్రిల్ 27, 2014

# ప్రచార డయరీ – ఏప్రిల్ 27, 2014

**అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

కాంగ్రెస్ పార్టీ కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నది. అది ఒక రెండంకెల పార్టీగా మిగిలిపోతుందన్న నిజాన్ని ఇప్పటికీ నమ్మలేకున్నది. రెండంకెల పార్టీ నిజాన్ని జీర్ణించుకొని, భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. రాజకీయాల్లో చివరి రోజంటూ లేదు అనేది సత్యం.

కానీ కొందరు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ బుద్ధిని మార్చుకోరు. కాంగ్రెస్ పార్టీ తాము పాలించడానికే పుట్టామని అనుకొంటున్నది. మరొకరు లేక మరోపార్టీ అధికారములోని రావడాన్ని అది ఊహించడానికికూడా సిద్ధముగా లేదు, అందులోనూ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని. గత 12 ఏండ్లుగా ఆయనను ఇరికించడానికి సకలయత్నాలు చేసిన పాపం వారిలో మోడీ అంటేనే భయాన్ని పుట్టిస్తున్నది. ఈ కారణముగానే గాంధీ కుటుంభీకులు నరేంద్ర మోడీ పేరు చెబితేనే ఆహేతుకమైన వేర్రితో చెలరేగుతున్నారు.

కాంగ్రెస్ మూడవ ప్రత్యామ్నాయంకు మద్దతును ఇవ్వవచ్చని సల్మాన్ ఖుర్షీద్ చెప్పినపుడు ఆయన కాంగ్రెస్ యొక్క ఓటమిని సరాసరి ఒప్పుకొంటున్నారు. అదృష్టవశాత్తూ, వారిపై ఉన్న అంచనాలను చూస్తే అటువంటి మతలబులు కూడా ఫలించవని తెలుస్తున్నది. మతలబులు చేయడములో దానికున్న సామర్థ్యాన్ని ఓటర్లు గుర్తించి, స్పష్టమైన ఎన్నికల ఫలితాలను ఇవ్వనున్నారు. కాంగ్రెస్ మద్దతుతో మూడవ ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేయాలనుకొనే వారు, పదేపదే విఫలమైన సిద్ధాంతానికి శ్రీకారం చుట్టనున్నారు. అవకాశాన్ని వాడుకొనేందుకు కూడిన వివిధ సిద్ధాంతాల ప్రాతిపదిక సుపరిపాలనను ఎప్పటికీ ఇవ్వజాలదు. రాజకీయ అస్థిరత్వాన్ని పెంచిపోషించే వారు చాలా మంది ఉన్నారు. అలా అయినా వారి ఉనికిని కాపాడుకోవాలను కొంటారు. ఓటర్లు చాల తెలివిగల వారనీ వారు కాంగ్రెస్ నే గాకుండా 'అస్తిరత్వాన్ని పెంచి పోషించి, వాడుకొనే వారికి' కూడా బుద్ధి చెబుతారని నా గట్టి నమ్మకం.

## కెప్టన్ గారికి అంశాలే కొరవడ్డాయి

కెప్టన్ అమరీందర్ సింగ్ యొక్క యుద్ధ పటిమను గురించి చెప్పిన తరువాత మొదటి విడుత పత్రికా ప్రకటనలు, కొన్ని తయారు చేసిన సమస్యలు వార్తల్లోకి వచ్చాయి. కానీ కొద్ది రోజుల్లోనే కెప్టన్ తమ బలహీనతలను బయట

పెట్టారు. ఆయన జాతీయ సమస్యలను చర్చించలేకున్నారు. ఆయన అవీ రెండు లేకే మూడు అంశాలను తిరిగి తిరిగి లేవనేత్తు తున్నారు, అవి లోక్ సభ ఎన్నికలు జరిగే ఈ సందర్భానికి సంబంధము లేకపోవడము విశేషం. పదేపదే లేవనెత్తే ఈ ఆశాలు వార్తలుగా కూడా పనికిరాకుండా పోయాయి. అందువలన ఆయన ప్రచారం చప్పబడి పోయింది.

చాలా మంది సెలబ్రిటీలు నా ప్రచారములో పాల్గొంటున్నారని కెప్టన్ గారి అభియోగం. అది నిజమే. కుటుంబ సభ్యులు, రాజకీయ స్నేహితులు, ఉన్నత స్థాయికి ఎదిగిన వారు చాలామంది నాకు ప్రచారం చేస్తున్నారు. నా రాజకీయ సహోదరులు, నాయకులు కూడా చాలానే చేసారు. కానీ కెప్టన్ గారికి ప్రచారము చేయడానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎందుకు ముందుకు రాలేదు? ఆయనకు ప్రచారము చేయడానికి శ్రీ ఆనంద్ శర్మను మించిన వారు ఎవరూ లేరా?

✻✻✻✻✻